# తెలంగాణ కెరటం

# TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 229 | జూన్ 19, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## అధునాతన సాంకేతిక కేంద్రాలుగా ఐటీఐలు

- రూ. 2,324.21 కోట్లతో ఐటీఐల ఆధునీకరణ
- నేడు మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన





హైదరాబాద్: ఆధునిక పరిశ్రమల (ఇండస్ట్రీ 4.0) అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ మిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఏటీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మల్లేపల్లి ఐటీఐలో శంకుస్థాపన చేయనున్నారు. ఐటీసీలకు సంబంధించిన ముఖ్య అంశాలు.. 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ. 2016.25 కోట్లు (86.74) ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి.



## నీట్' వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్

న్యూఢిల్లీ జూన్ 18 బీ: వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. "న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని సుప్రీంకోర్టు , జాతీయ పరీక్ష మండలి( ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'నీట్' పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోహాభేటీ అయిన లాక్ హీడ్ మార్టిన్ కంపెనీ హెడ్ మిస్టర్ ఫర్నాండేజ్ ,పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉన్నతాధికారులు

## మ్యాన్ ఆఫ్ ది మంత్' భద్రత

### అవార్డులను రైల్వే సిబ్బందికి ప్రధానం చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్



హైదరాబాద్ : దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ డివిజన్ లలోని సిబ్బంది తమ విధి నిర్వహణలో అప్రమత్తంగా వుంటూ అంకితభావంతో విధులు నిర్వహించిన 12 మంది ఉద్యోగులకు "మ్యాన్ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో ఈ రోజు అనగా జూన్ 18 , 2024న జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ధనంజయులుతో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు మరియు ఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 12 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు మరియు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకుగాను : సికింద్రాబాద్ డివిజన్ -03, హైదరాబాద్ డివిజన్-01 , విజయవాడ డివిజన్ -02, గుంతకల్ డివిజన్ - 03, నాందేడ్ డివిజన్ - 01 మరియు గుంటూరు డివిజన్-02 "మ్యాన్ ఆఫ్ ద మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, కీ/గేట్ మ్యాన్ మరియు ట్రాక్ మెయింటెయినర్లు మొదలైన వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ అవార్డులు ఇతర రైల్వే ఉద్యోగులను సంకల్ప దీక్షతో విధులను నిర్వహించేందుకు ఎంతగానో ప్రేరేపిస్తాయని , అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కుడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం శ్రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ లోని రైలు కార్యకలాపాల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. జోన్‌లో సేఫ్టీ డ్రైవ్‌లను కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండేందుకు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. లోకో పైలట్లు, షంటర్స్, ట్రాక్ మెయింటెయినర్లు, గార్డులు తదితర క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ఎప్పటికప్పుడు భద్రత పై కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జోన్‌లో సరుకు రవాణా కార్యకలాపాలపై జనరల్ మేనేజర్ సవివరంగా సమీక్ష నిర్వహించారు. తదుపరి జనరల్ మేనేజర్ ట్రాక్ పునరుద్ధరణలకు సంబంధించి కొనసాగుతున్న పనుల పురోగతిని కూడా సమీక్షించారు.

## ప్రజావాణీలో అత్యధిక అర్జీలు రెవెన్యూ, హౌజింగ్ కు సంబంధించినవే...

### – రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జీ.చిన్నారెడ్డి

హైదరాబాద్, జూన్ 18:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందచేశారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 607 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 176, హౌసింగ్ కు సంబందించి 58 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖ కు సంబందించి 54, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖకు సంబందించి 36, హోం శాఖకు సంబందించి 62 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబందించి221 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.



ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్‌హెగ్డే



హైదరాబాద్ జూన్ 18: హైదరాబాద్ సిటీ (ట్రాఫిక్ డీసీపీగా రాహుల్‌హెగ్డే) నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన బదిలీల్లో సిటీ ట్రాఫిక్ డీసీపీగా ఉన్న రాహుల్ హెగ్డే సూర్యాపేట ఎస్పీగా వెళ్లారు. ఇప్పుడు జరిగిన బదిలీల్లో యథాస్థానానికి వచ్చారు. అలాగే, ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న సాదన రష్మి పెరుమాళ్‌ను నార్త్‌జోన్ డీసీపీగా బదిలీ చేశారు. అలాగే బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావును బదిలీ చేసి ఆయన స్థానంలో సురేష్?కుమార్‌ను, శంషాబాద్ డీసీపీ గా ఉన్న నారాయణరెడ్డిని బదిలీ చేసి ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఉన్న రాజేష్?ను, మేడ్చల్ డీసీపీగా ఉన్న నికితాపంత్‌ను బదిలీ చేసి ఆమె స్థానంలో కోటిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాజ్ నాథ్ ఇంట్లో బిజెపి నాయకుల సమావేశం

న్యూఢిల్లీ: లోక్ సభ స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ అభ్యర్థులను ఎంపిక చేసుకునే విషయంలో చర్చించేందుకుగాను బిజెపి అగ్రనేతలు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇంట్లో మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. హాజరయిన వారిలో మనోహర్ లాల్ ఖట్టర్, భూపేంద్ర యాదవ్, విరేంద్ర కుమార్, పియూష్ గోయల్, అన్నపూర్ణా దేవి, ఎస్. జయశంకర్, జెడి(యూ)కు చెందిన లలన్ సింగ్, లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) నాయకుడు చిరాగ్ పాశ్వాన్ ఉన్నారు.

దిగువ సభ తొలి సమావేశం ఆరంభమైన రెండు రోజులకు లోక్ సభ స్పీకర్ ఎన్నిక జూన్ 26న జరుగనున్నది. ఇదిలావుండగా మహారాష్ట్ర బిజెపి ప్రధాన గ్రూప్ తో కూడా పార్టీ ప్రధాన కార్యాలయంలో వేరుగా ఓ మీటింగ్ సాయంత్రం జరుగనున్నది. అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ వ్యూహంపై చర్చించేందుకు ఈ సమావేశం జరుగనున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, ఆశిశ్ శెలర్, ఎంపీ అశోక్ చవాన్, మంత్రి గిరీశ్ మహాజన్, ఇతర నాయకులు హాజరుకానున్నారు. ఈ సమావేశానికి బిజెపి చీఫ్ జెపి. నడ్డా అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బిజెపి ప్రధాన కార్యదర్శి(ఆర్గనైజేషన్) బి.ఎల్. సంతోష్ కూడా హాజరు కానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఓటర్లే నాకు ఓనర్లు.. మీ కాలుకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తా


### – ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్ జూన్ 18 : మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గ ప్రజలకు సేవచేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్‌కు అభినందన కార్యక్రమాన్ని ఎఫ్‌సీఐ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈటల మాట్లాడుతూ నా విజయాన్ని సువర్ణ అక్షరాలతో లిఖించవచ్చన్నారు. డబ్బు, మద్యాన్ని నమ్ముకున్న వారికి నా విజయం చెంపపెట్టు అన్నారు. మాట ఇచ్చినవాళ్లే గెలిపించినారని, ఓటర్లే నాకు ఓనర్లు అన్నారు. విశ్వాసం, నమ్మకం నామీద ఏవిధంగా పెట్టి గెలిపించారో అదేవిధంగా మీ కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. ఎక్కడ సమస్యలున్నా పరిష్కరించడమే నా కర్తవ్యం అన్నారు. పిలుస్తే పలికే నాయకుడినని, మీ కాలుకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తానని పేర్కొన్నారు.

# బెజ్జూరు లో భూ వివాదాలు





తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) జూన్ : 18: బెజ్జూరు మండలంలో భూ వివాద గొడవలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి ఇరువురి మధ్య ఘర్షణలకు దారి తీస్తున్నాయి బెజ్జూర్ మండలం అంబగట్టి శివారులో ఇరువురి మధ్య భూ వివాదం చెలరేగింది. దీంతో ఇరువురు కర్రలతో బండ రాళ్ళతో ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో భూతగాదాలతో 10 కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ విక్రమ్ తెలిపారు. మండలంలోని మర్డిడి గ్రామ శివారులో గజ్జల సురేష్ కొనుగోలుచేసి సాగు చేసు కుంటున్నభూమి దున్ని విత్తనాలు పెట్టిన తర్వాత ఒక బడా లీడర్ అండదండలతో భిక్షపతి అడ్డుకున్నారు అని గజ్జల సురేష్ ఆరోపించారు దీంతో ఇరువురిమధ్య భూవివాదం చెలరేగి పరస్పర ఒకరిపై మరొకరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు చేసుకున్నారు

ఈ గొడవలకు కొంతమంది బడా లీడర్ల హస్తం ఉందని దీంతో అమాయక ప్రజలు రైతులు కేసుల పాలౌతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ విక్రమ్ తెలిపారు

# పోడు రైతుల జోలికి వస్తే ఆందోళనలు...

తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) జూన్ 18: హైదరాబాద్ : మంగళవారం నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మరియు ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పోడు భూముల సమస్యను ఫారెస్ట్ అధికారులు జటిలం చేస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం పోడు భూములలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. ఆదిలాబాద్ నుంచి మొదలుపెట్టి ఇల్లందు వరకు ప్రాణహిత మరియు గోదావరి పరివాహక ప్రాంతంలో పోడు రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు దాష్టీకాలకు అంతేలేకుండా పోయిందని విమర్శించారు. పట్టా భూములలో కూడా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఇది అన్యాయమని అన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఫారెస్ట్ అధికారులను కట్టడి చేయాలని, పోడు రైతుల జోలికి ఫారెస్ట్ అధికారులు వెళ్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసి పోడు రైతుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ



జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. శిల్పారెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్తాపూరే అశోక్ పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఆర్థిక సాయం అందజేత

**– మన తెలంగాణ రిపోర్టర్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) : జూన్ 18: బెజ్జూర్ మండలం లోని కుకుడ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ పత్రిక విలేకరి లిదుర్గం దేవాజి కి దాతలు అందించిన డబ్బులను మంగళవారం మన తెలంగాణ రిపోర్టర్ కనుకుంట్ల శ్రీనివాస్ మండల నాయకులతో గ్రామ ప్రజలతో కలిసి అందించారు. ఒక లక్ష అయిదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని నేడు కుకూడా గ్రామంలోని వారి నివాసంనికి వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన దాతలు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా యువకులు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని దాతల ద్వారా నిధులు సేకరించిన మన తెలంగాణ విలేకరి లికనుకుట్ల శ్రీనివాస్ ను అధికారులు అభినందించారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహమత్, కొండవీటి భాస్కర్ రాజు, ఖాజా మొయినుద్దీన్, సామల తిరుపతి, తెలంగాణ జావిద్, చాకటి శ్రీధర్ చారి అమీరుద్దీన్, కనుకుట్ల శ్రీనివాస్, మహమ్మద్ ఆబిద్ ఖాన్, గుమ్ముల శ్రీనివాస్,తాజుద్దీన్, ఎర్రోజు శ్రీనివాసాచారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చేందుకు అధిష్టానం దృష్టిలో ఉన్న ఎంపీ సురేష్ షెట్కార్

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 18: సంగారెడ్డి జిల్లా రెండోసారి జహీరాబాద్ ఎంపీగా గెలుపొంది పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చేందుకు అధిష్టానం దృష్టిలో ఉన్న ఎంపీ సురేష్ షెట్కార్ కు సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బిసి సెల్ ఎస్టీ సెల్ యువ నాయకులు వీర అభిమానులు

జహీరాబాద్ పార్లమెంట్ మెంబర్ గా రెండోసారి పిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కార్ సుమారుగా 50వేల మెజార్టీతో గెలుపొంది జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులను కార్యకర్తల్లోనూ మంచి ధైర్యాన్ని ఇచ్చి ఆనందాన్ని సంబరాలను జరుపుకునే విధంగా ఎంపీగా గెలవడం కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు తహెరెల్లి ఎస్సి సెల్ తాలూకా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గైని సాయిలు బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ తాలూకు అధ్యక్షులు సాయిల్ పటేల్ ఎస్టీ సెల్ తాలూకు అధ్యక్షులు నెహ్రూ నాయక్ బక్షిరామ్ రమేష్ తదితరులు ఎంపీ సురేష్ షెట్కార్ కు శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బీసీ అధ్యక్ష పదవి రేసులో సురేష్ కుమార్ షెట్కార్ పేరును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలించి పిసిసి అధ్యక్షులు ఇచ్చేందుకు ఢిల్లీ పెద్దలకు పంపినట్లు పత్రికల్లో రావడం జరిగిందని అందుకోసం పిసిసి అధ్యక్ష పదవి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కు ఇవ్వాలని అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు మంచి పేరు పొందిన నాయకులకు ప్రజానాయకులకు రాష్ట్ర అధిష్టానం నాయకులు ఢిల్లీ అధిష్టానం నాయకులు గుర్తింపు ఇస్తుందన్న విషయంలో ఉదాహరణకు ఎంపీ సురేష్ షెట్కార్ కు ఇస్తున్న గుర్తింపు తెలిసిందని వారు పేర్కొన్నారు తప్పకుండా నీతి నిజాయితీకి



మనసున్న మారాజు గా పేరుపొందిన ఎంపీ సురేష్ కుమార్ పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని పేర్కొన్నారు

### శ్రీనివాస్ పురం 8వ వార్డు లో మరణించిన జక్కుల మన్నెంకొండ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో శ్రీనివాసపురం 8వ వార్డుకు చెందిన జక్కుల మన్నెంకొండ మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, ఉమ్మల్ల రాములు, బాలస్వామి, వెల్డింగ్ నరసింహ, శాంతన్న, ఎక్స్ ఎంపిటిసి శివ, జి రాములు, రమేష్ ,సురేష్ ,అందరు కలిసి మరణించిన జక్కుల మన్నెంకొండ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది


# పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**– టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్,**



కుర్చీలు అందజేస్తున్న దృశ్యం

# కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి...



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 18: చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ అనుకోడా గ్రామంలో పిచ్చి కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందిన ఘటన మంగళ వారం చోటుచేసుకుంది. ఫారెస్ట్ రేంజ్ అధికారి పూర్ణచంద్ తెలిపిన వివరాల ప్రకారం.. పొలాలలో కృష్ణ జింకలు ఆహారం కోసం గుంపులు గుంపులుగా తిరుగుతూ మేత కొరకు మేస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే ఒక్క కృష్ణ జింకను పిచ్చి కుక్కలు వేటాడుతూ వెంబడిస్తూ పొలాల నుంచి బాలాజీ అనుకోడా గ్రామం వైపు పరుగులు తీస్తూ గ్రామం వైపు రావడంతో గ్రామస్తులు గమనించారు .కుక్కల దాడి నుంచి కృష్ణ జింకను కాపాడి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు బాలాజీ అనుకొడా గ్రామంలో చేరుకొని గ్రామస్తులు కృష్ణ జింకను ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పారు.

ఈ దాడిలో గాయపడిన కృష్ణాజింకను వైద్యం కోసం తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందినట్లు. మృతి చెందిన కృష్ణ జింకను పోస్టుమార్టం నిర్వహించి ఖనాన చేసినట్లు తెలిపారు.

### మధునూర్ మరియు బిచ్కుంద ఎంపీడీవో కార్యాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



తెలంగాణ కెరటం జుక్కల్ ప్రతినిధి: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని మదునూరు మరియు బిచ్కుంద మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయలను మంగళవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుట్టు మిషన్ కేంద్రాలను సందర్శించి వారికి పలు సూచనలు సూచించారు. మహిళా సమాఖ్య సిబ్బందికి నాణ్యమైన బట్టలతో బట్టలు కుట్టించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాలలో మదునూర్ మరియు బిచ్కుంద ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు బిజెపి నాయకులతో మాట్లాడటం జరిగింది



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జూన్ 18: మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రము లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు బిజెపి నాయకులతో మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని అందుకు అందరు కలిసి కృషి చెయ్యాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజీపేట రాజేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యర్శి మాణిక్య అశోక్, మండల బిజెపి అధ్యక్షుడు రాకేష్, మండల బిజెపి కార్యదర్శి కృష్ణ, వెల్మకన్న బూత్ అధ్యక్షుడు వనమాల రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు హరీష్ గౌడ్, మండల కోశాదికారి సతీశ్ చారి, ఓబీసీ మూర్చ మండల అధ్యక్షుడు విష్ణు, బిజెపి నాయకులు అంజనేయులు, అఖిల్ ఉన్నారు

# మొన్న కోరారు నేడు నెరవేర్చారు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల్ లోని మూడు గుంటల (2బిహెచ్ కె) దగ్గర గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ని కళాశాల విద్యార్థులు కలిసి బస్సు సౌకర్యం గురించి విజ్ఞప్తి చేసారు కలశాల విద్యార్థులు బస్సు సౌకర్యం సరిగా లేక ఇబ్బంది పడుతున్నారని , కళాశాల ఎదుట బస్ స్టాప్ లేక విద్యార్థినులు 1కిలోమీటరు నడిచి వెళ్తున్నారని చెప్పారు ఇది విన్న గౌరవ శాసన సభ్యులు విషయాన్ని సీరియస్ గా తీసుకొని మరుక్షణమే ఆర్ టి సి అధికారులకు కాల్ చేసి కళాశాల ఎదుట బస్ స్టాప్ పెట్టి ,విద్యార్థుల సమయనుగునంగా బస్సులు ఆపాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని ఆదేశించారు ఆదేశించిన 2వ రోజే ఆర్ టి సి అధికారులు కళాశాల ఎదుట బస్ స్టాప్ బోర్డ్ ని అమర్చి కళాశాల విద్యార్థుల సమయణుగుణంగా బస్సులను వేయడం జరిగింది.

చెప్పిన 2వ రోజే బస్సు రావడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు .

# గమ్యం చేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్



పశ్చిమ బెంగాల్‌లో గూడ్స్ రైలు ఢీకొని ప్రమాదానికి గురైన కాంచన్‌గంగా ఎక్స్‌ప్రెస్ మంగళవారం 850 మంది ప్రయాణికులతో గమ్య స్థానమైన సీల్దాహ్‌కు చేరుకుంది. ప్రమాదంలో దెబ్బతినకుండా మిగిలిన బోగీలతో రైలును తెల్లవారుజామున 3.16 గంటలకు అధికారులు గమ్యస్థానానికి చేర్చారు. ప్రయాణం మధ్యలో అన్ని స్టేషన్లలో ప్రయాణికులకు వైద్య సాయాన్ని, ఆహారాన్ని, మంచినీటిని అందించారు. సీల్దాహ్ నుంచి వారిని ఇళ్లకు చేర్చారు.

## అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు మంజూరు...

అక్రిడేషన్ కాలపరిమితిని మరో మూడు నెలలు పొడిగింపు. కొంతమంది జర్నలిస్టులు జర్నలిజన్ని అబాసుపాలు చేస్తున్నారు... వాళ్లను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి.

# .పురనిపెట్ లో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్” ప్రారంభం.



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 18: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం పురనిపెట్ గ్రామం లో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్” ఘనంగా ప్రారంభం అయింది. డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా గ్రామ యువజన నాయకులు దైడి.సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన సంఘాల నాయకులు దైడి సురేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసన్నీ ఇస్తాయని, దేహ దారుణ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజం అని, స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, దృఢమైన సంకల్పంతో ముందుకు సాగాలని కొనియాడారు. గెలిచినవారు మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని, ఓడినవారు గెలిచేందుకు పట్టుదలతో పాటుపడాలని, నిరాశ పడవద్దని ఆయన కోరారు. ముందుగా టోర్నమెంట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, కరచాలనం చేసి టోర్నమెంటును ప్రారంభించారు.ప్రారంభ మ్యాచ్ లో కొనసముందర్ మరియు సంతోష్ నగర్ మధ్య రసవత్తరంగ మ్యాచ్ జరగగా, సంతోష్ నగర్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

# కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 18: చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ అనుకోడా గ్రామంలో పిచ్చి కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఫారెస్ట్ రేంజ్ అధికారి పూర్ణచంద్ తెలిపిన వివరాల ప్రకారం పొలాల్లో కృష్ణ జింకలు ఆహారం కోసం గుంపులు గుంపులుగా తిరుగుతూ మేత కొరకు వస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే ఓ కృష్ణ జింకను పిచ్చి కుక్కలు వేటాడడంతో పొలాల నుంచి బాలాజీ అనుకోడా గ్రామం వైపు పరుగులు తీస్తూ గ్రామంలోకి రావడాన్ని గ్రామస్తులు గమనించారు. కుక్కల దాడి నుంచి కృష్ణ జింకను కాపాడి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు బాలాజీ అనుకొడా గ్రామంలో రావడంతో కృష్ణ జింకను ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పారు. ఈ దాడిలో గాయపడిన కృష్ణజింకను వైద్యం కోసం తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

# నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడులలో 6,67,075/- రూపాయల విలువ గల అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్ల పట్టివేత




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్18): నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు, సంయుక్తంగా పలు కిరాణా షాపులలో దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్లను, పాన్ మసాలా మరియు పొగాకు జర్ధా కలిపి అమ్ముతున్నందున పట్టుకొవడం జరిగింది. పట్టుబడిన వారి వివరాలు:

1) అశోక్ పసారి కిరాణం మరియు గోదాంలో 6,44,865/- రూ. విలువ గల గుట్కా పట్టివేత.

2) కే. వెంకట్ రాములు తండ్రి కృష్ణయ్య కు చెందిన కృష్ణ కిరణంలో 13,090/- రూ. విలువ గల గుట్కా పట్టివేత. 3) నజీర్ అహ్మద్ అబ్దుల్ చెందిన కిరాణంలో 9120/- విలువగల గుట్కాలు, విమల్, టొబాకో పట్టివేత. ఈ సందర్భంగా పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున ఎస్ఐ గారు పంచనామా అనంతరం సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంబర్ జార్ధ, గుట్కా లను నిషేధించినందున వాటిని ఎవరు కూడా రవాణా చేయడం గాని, నిల్వ ఉంచడం గాని, ప్రజలకు అమ్మడం గాని చేయరాదని లేనియెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

# మందమర్రి ఏరియా లో ఇ.పి ఆపరేటర్ ట్రైని,డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహణ.




తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూన్ 18: మందమర్రి ఏరియా సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన ఇ.పి ఆపరేటర్ ట్రైని,డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్ట్ ను జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. మందమర్రి ఏరియా లో ఇ.పి ఆపరేటర్ ట్రైని,డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్టులో 187 మందికి గాను100 మందికి పరీక్ష నిర్వహించడం జరిగింది.మిగతా 87 మందికి19వ తేదీన 6.00 గంటల నుంచి నిర్వహించబడుతుందని తెలిపారు.నిర్వహించిన పరీక్షలో 100 మందికి గాను 90 మంది టెస్టుకు కు హాజరు కావడం జరిగింది,ఇందులో 46 మంది ఉత్తీర్ణత పొందారు,44 మంది ఉత్తీర్ణత సాధించలేదు.10 మంది గైర్హాజరు అయ్యారు. వీరు ఈనెల 30 వ తేదీన కొత్తగూడెం లో జరుగు రాత పరీక్షకు హాజరవుతారని జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ తెలియజేశారు.అలాగే ఇక్కడ ఉత్తీర్ణత పొందిన అందరు కూడా మంచిగా చదివి రాత పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఈపి ఆపరేటర్లు కావాలని కోరుతూ ఇక్కడ ఉత్తీర్ణులైన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేట్ డై.పీఎం, సంతోష్,డీజీఎం ఐఈడి రాజన్న, కేకే ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ సూర్యనారాయణ రాజు,పి.ఎం ఎస్.శ్యాంసుందర్,డివైపీఎం . సత్య బోస్,ఎస్.ఈ వర్క్ షాప్ నాగరాజు నాయక్,ఏఎస్ఓ రవి, అన్ని సంక్షేమ అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ సూపర్డెంట్ రాయలింగు,పర్సనల్ సిబ్బంది,వర్క్ షాప్ సిబ్బంది ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతులకు అవగాహన సదస్సు.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 18): పాడి రైతులకు నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో జోనల్ ప్రతినిధి సత్యనారాయణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ కి పాలు పోసే పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తూ గిట్టుబాటు ధర కల్పించడం, జరుగుతుందని, పాడి రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడం, జరుగుతుందని పాడి రైతులకు సబ్సిడీపై దాన ఇవ్వడం, సామాజిక భద్రత కల్పించడం, పాడి గేదెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ భద్రత భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రతినిధి కేబీ నర్సింగరావు మరియు ఏరియా మేనేజర్ వెంకటేష్, మేనేజర్ భూపాల్, ఖాసీం, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక గంట మీకోసం - నిత్య ఆరోగ్యం మీ సొంతం ..

**- ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉచిత యోగా శిబిరం నిర్వాహనకు ఏర్పాట్లు.**

**- ప్రఖ్యాత యోగా గురువులు శంకరాచార్య ఆధ్వర్యంలో**






మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్, జూన్ 18 (తెలంగాణ కెరటం): ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని జవహర్ నగర్ లోని బిజెపి కార్యాలయంలో ప్రముఖ యోగ గురువులు శంకరాచార్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ.. జూన్ 21 న ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించే యోగ దినోత్సవం సందర్భంగా ఉచిత యోగా శిక్షణకు శ్రీకారం చుట్టారు. ఎంతో బిజీగా జీవనం గడుపుతున్నటువంటి మానవాళికి ఆరోగ్యం ముఖ్యమైందని వారు అన్నారు. బాలాజీ నగర్ లోని బీజేపి కార్యాలయంలో 19 వ తేది బుధవారం నుండి 23 వ తేది ఆదివారం వరకు ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు ఉచిత యోగ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గాలి, నీరు, ఆహారం కలుషితమై ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు క్రమ క్రమంగా క్షీణిస్తూ వస్తుందని తెలిపారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అనేక అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. అనారోగ్యాన్ని తరిమి కొట్టడమే యోగా యొక్క ముఖ్య లక్షణం అని తెలిపారు. ఉబకాయం, మధుమేహం, రక్త పోటు, గ్యాస్, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, కంటి చూపు మందగించడం, శ్వాస, గుండెకు సంబంధించిన వివిధ సమస్యలతో పాటు పని ఒత్తిడితో వచ్చే అలసట, తలనొప్పి, నిద్రలేమితనంతో ప్రజలు నానా యాతనలను అనుభవిస్తున్నారని తెలిపారు.

ప్రతి ఒక్కరు కూడా నిత్యము యోగ సాధన చేయడం ద్వారా అనేక దీర్ఘకాల రోగాల నుండి బయటపడడమే గాక శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ శారీరక దృఢత్వం, ఏకాగ్రత, ముఖవర్చస్సు కలిగి ఎంతో ఆనందంగా జీవితాన్ని గడుపుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని “మీ కోసం ఒకే ఒక గంటసేపు” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ యోగ జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు.

# విద్య ద్వారానే సమాజంలో మనిషికి గౌరవం గుర్తింపు.

**- జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి (డి.అర్.డి.ఏ)ఎస్.కిషన్.**



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూన్ 18: విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి(డి.అర్.డి.ఏ )ఎస్. కిషన్ అన్నారు.మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ముందుగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలను,ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డం కాదని విద్యను మధ్యలో అపినవారు కూడా ఓపెన్ గా టెన్త్,ఇంటర్,డిగ్రీలు చదువుకోవాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు.ఈసందర్భంగా శిక్షకులు ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ డి.అర్.పి బండ శాంకరీ,శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక,శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్,శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద,శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తో మాట్లాడిన ఎంపీ రఘునందన్ రావు.

**- మెదక్ లో జరిగే అల్లర్ల విషయంలో ఆరా తీశారు.**











తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా,ప్రధాన ప్రతినిధి జూన్ 18: మెదక్ పట్టణంలో గోమాతలను రక్షించి తప్పుడు కేసుల్లో జైలు వెళ్లిన గోరక్షకులను మెదక్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో ములక్కాత్ ద్వారా పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన మెదక్ ఎంపీ మాధవినేని రఘునందన్ రావు. ఘటనలో అలసత్వం వహించిన సంబంధిత పోలీసులు, జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్ టౌన్, రూరల్ సిఐలు అతి ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు. వారిని త్వరలోనే ఇంటికి పంపుతానని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా ఎస్పీతో మాట్లాడి అన్ని గొడవలు సద్దుమణిగేలా చూడాలని ఆయన కోరారు. పట్టణంలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని రఘునందన్ రావు ఎస్పీకి సూచించారు. రఘునందన్ రావు తో పాటు బిజెపి మెదక్ ఇన్చార్జి, నిజాంపేట జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్, బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ అబ్యర్థులకు హైదరాబాద్ బంజారాహిల్స్ లో గల తెలంగాణ ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కల్ నందు ఉచిత శిక్షణ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అదికారి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుకోసం ప్రిలిమ్స్ ?:17.06.2024 2 10.07.2024 వరకు ఆన్లైన్ ద్వారా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.తేదీ:21.07.2024 రోజున నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా అబ్యర్థులను ఎంపిక చేసి తెలంగాణ స్టడీ సర్కల్ లో 10 నెలల పాటు ఉచిత రెసిడెన్సియల్ కోచింగ్ కల్పించబడుతుందని చెప్పారు ఇందుకొరకువార్షికాయాదాయం రూ.3,00,000/- లక్షల లోపు కలిగి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి క్యాటగిరికి చెందిన జనరల్ డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులు. అని అన్నారు.మరిన్ని వివరాలలకు సంప్రదించవలసిన ఫోన్ నం. 9849526767, మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, మెదక్ నందు ఉదయం 10:30 నుండి 5:00 లోపు సంప్రదించగలరు.

# కనుల పండుగ ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం




తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి :జూన్ 18: రాయపోలు మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్ని కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులు వేద పండితులు చేత కళ్యాణ మహోత్సవం నిర్వహించడానికి దేవస్థానాన్ని రంగురంగులతో విద్యుత్ కాంతలతో ముస్తాబు చేశారు. మూడవహొహొరోజు మంగళవారం తెల్లవారు జామున ఉ. 3-00 గం.ల నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు నిర్వహించబడును. మంగళవారం 18 వ తేదీన ఉ. గం.11-35 ని.లకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి-జమదగ్ని కళ్యాణం వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలోహొ కళ్యాణ మహొత్సవం నిర్వహించడం జరిగింది.

ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.హొరాయపోల్ మండల కేంద్రంతో పాటుహొ చుట్టుపక్కల గ్రామాల భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.

## కొత్తపల్లి గౌడ సంఘం గ్రామ అధ్యక్షులుగా మహేష్ గౌడ్



తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి :జూన్ 18: రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి గౌడ సంఘం గ్రామ అధ్యక్షులుగా చుంచనకోట మహేష్ గౌడ్. ఉపాధ్యక్షులుగా సూచన కోట కృష్ణ గౌడ్. డైరెక్టర్లుగా బాగా గౌడ్, నరేష్ గౌడ్, నర్సింలు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి నూతన గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సుంచనకోట మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా గౌడ కులస్తుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహేష్ గౌడ్ ని గ్రామ గౌడ కులస్తులు ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు మంతూరి యాదగిరి గౌడ్, చుంచనకోట నాగుల్ గౌడ్, సుంచనకోట ఆంజనేయులు గౌడ్, నరసింహులు గౌడ్, రాజా గౌడ్, మల్లేశం గౌడ్, రాములు గౌడ్, యాదగిరి గౌడ్, స్వామి గౌడ్, ముత్యాలు గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగుల్ గౌడ్, సాయి గౌడ్, కృష్ణ గౌడ్, భాస్కర్ గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు ఇటీవల మరణించినందున పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కల్హేర్ మండలంలో గల మాసాన్ పల్లి గ్రామానికి చెందిన సమేల్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున.వారి భార్య పోచమ్మ కి మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు. మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. వారితోపాటు మండల జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరావు,మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్, నాయకులు సాయి గోండా కృష్ణ గౌడ్, జైపాల్,ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## తుల్జాపూర్ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డితో కలిసి మంగళవారం తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్. వినోద్ పాటిల్.కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## కూలిన మురుగు కాల్వ శిథిలాల తొలగింపును పరిశీలించిన

**– మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్**



దుబ్బాక:జూన్18,(తెలంగాణ కెరటం): దుబ్బాక పట్టణంలోని రెడ్డి సంఘం వద్ద గతంలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువ కొంత భాగం కూలిపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడి, నీరు పూర్తిగా నిలిచిపోయింది. ఫలితంగా వర్షాకాలం ప్రారంభమవడంతో నీటి ప్రవాహానికి మరింత ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండడంతో మంగళవారం కూలిన మురుగు కాలువల శిథిలాల తొలగింపు ప్రక్రియను జెసిబితో చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి మురుగు కాల్వ శిథిలాల తొలగింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, త్వరలోనే కూలిన ప్రాంతంలో నూతన మురుగు కాలువ నిర్మాణం చేపడతామని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం కానుండడంతో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయించడంతోపాటు గడ్డి నివారణ మందు పిచికారి, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణకు ఫాగింగ్ ప్రక్రియను చేపడతామన్నారు.ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.

- విధుల్లో పక్షపాతం వహిస్తే జైల్లో ఊచలు లెక్కబెడతారు జాగ్రత్త.
- హిందీలోకో నీతి,ముస్లింలకు ఓ నీత.
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు మండిపాటు.
- మెదక్ సబ్ జైల్ లో ఉన్న పార్టీ కార్యకర్తలను పరామర్శించిన అనంతరం జైలు నుండి బయటకు వచ్చి విలేకరులతో మాట్లాడారు.






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 18: మెదక్ పట్టణంలో బక్రీద్ పండగా కంటే ముందు రోజు జరిగిన సంఘటనలో తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలో ఈరువర్గాల ఘర్షణలో అరెస్ట్ అయిన బిజెపి నాయకులు కార్యకర్తలను మెదక్ సబ్ జైల్ కు వెళ్లి ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.జరుగుతున్న సంఘటనల పట్ల పోలీసులను అప్రమత్తం చేసిన పోలీసులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్థానికంగా ఉన్న మహిళా ఏఎస్ఐను బూతులు తిడితే కూడా కనీసం కేసు నమోదు చేయని ఆచేతన దుస్థితిలో పోలీసు యంత్రాంగం ఉందన్నారు.చట్టం ముందు అందరూ సమానమే అనే పదాన్ని మేము గౌరవిస్తున్నాము, కానీ పోలీసులు గౌరవిస్తలేరు అన్నారు.ఎవరిమెప్పుల కోసమో, పోస్టింగ్ ల కోసమో ఎవరిని కాపాడుకోవడం కోసం కుట్రలు కుతంత్రాల చేసుతున్నరని ఆరోపించారు. ప్రజల ముందు ఒక చర్చకు ఉంచాలనే ఉద్దేశంతో కోర్ట ముందు మాట్లాడుతున్నా అని స్పష్టం చేశరు.హిందువులకో ఓ నీతి ముస్లింలకు ఓ నీతి లాగా పోలీసుల వ్యహరించరన్నారు. ఈరోజు కూడా 14మందిని పట్టుకొచ్చిటౌన్ పోలీస్ స్టేషన్ లో పెట్టడంకాదు ఏఎస్ఐ ని బూతులు తిట్టిన వారిని పట్టుకొస్తే మీ యూనిఫామ్ కు విలువ ఉంటుందన్నారు. చిన్న పిల్లల్ని ఆధార్ కార్డులు తీసుకురమ్మని బెదిరించి గంటల కొద్దీ కూర్చోబెట్టి పట్టణ సీఐ భయభ్రాంతులకు గురి చేస్తున్నారట ఎవరు భయపడద్దన్నారు. పోలీస్ అధికారులు డ్యూటీ చేస్తే సరిగా చేయండి చేతకాకపోతే సెలవు తీసుకొని వెళ్లాలని సూచించారు పిర్యాదు చేసిన వ్యక్తి నీ ఎవరి మేప్పు కోసం ప్రవేట్ ఆసుపత్రిలో ఉంచుతున్నారనీ ఆయన ఉర్దూలో ఫిర్యాదు చేస్తే దాన్ని తెలుగులోకి కానిస్టేబుల్ తర్జుమా చేస్తారా..? అని ప్రశ్నించారు.తప్పుడు పనులు చేసే పోలీస్ అధికారులకు చాలా సందర్భాల్లో మీ తరఫున రఘునందన్ రావు మీకువాకలత్ చేశాడు. మీకు వ్యతిరేకంగా నేను వాకలత్ చేయడం మొదలుపెడితే మీరు కచ్చితంగా మీరు జైలు పంపిన దగ్గరికి మీరు కూడా పోతారని హెచ్చరించారు.ఫోన్ టాపింగ్ లో చాలామంది ఉత్సాపడి ప్రస్తుతం ఎక్కడున్నారో గుర్తు పెట్టుకోవాలి అన్నారు. మెదక్ లో ఉన్న టౌన్, రూరల్ సిఐ లకు మీ వీడియోల సిసిటివి ఫుటేజిలను జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసి న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీని కోరుతా అన్నారు.టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్న 14 మందిని పంపిస్తే మేము ఎస్ పి ఆఫీస్ నుండి ఇంటికి వెళ్తామని లేకపోతే టౌన్ పోలీస్ స్టేషన్ వచ్చి విడిపించుకుని వెళ్తామని హెచ్చరించారు.ఐజి రంగనాథ్ కరీంనగర్, వరంగల్ లో ఎక్కువ ఉత్సాహం చూపించి బిజెపి చేతిలో శ్రుంగభ్రంగమైంది అన్నారు.టెలిఫోన్ ట్యాపింగ్ లో కూడా పింకీ యూనిఫామ్ వేసుకున్న పోలీసులు మాకు ఎదురులేరని చాలా ఎగిరారు ఇప్పుడు శ్రీకృష్ణ జన్మస్థానం లో ఉన్నారనీ గుర్తు చేశారు. తొందరపడి మెదక్ పోలీసులు తప్పుడు పనులు చేస్తే కచ్చితంగా మీరు కూడా శ్రీకృష్ణ జన్మ స్థలానికి వెళ్ళక తప్పదనీ హెచ్చరించారు. మీ యూనిఫామ్ లో ఉన్న ఏఎస్ఐ ని తిడితే పోలీసు వాళ్లకు రోషం వస్తలేదా అన్నారు ఆరిఫ్ అనే వ్యక్తిని సాయంత్రం వరకు ప్రైవేటు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు అరెస్ట చేయడం పోలీసులకు చేతకాకపోతే యూనిఫామ్ వేసుకోవడం బంద్ చేయాలన్నారు ఆరిఫ్ అనే వ్యక్తికి ఎక్కడ గాయమైంది ,ఏ హాస్పిటల్ లో ఉన్నాడు, ప్రవేట్ హాస్పిటల్ ఎందుకు ఉంచారు, ప్రభుత్వ ఆసుపత్రికి ఎందుకు పంపలేదు, ఇంకెన్ని రోజులు ఉంచుతారనీ పోలీసులను ప్రశ్నించారు.

గ్రేవియస్ ఇంజుర్ తీసుకొస్తే ఆయన ఆస్పత్రిలో ఉన్నాడని బెయిల్ పిటిషన్ వేస్తే మా వాళ్లకు బెలు రావద్దని పోలీసులు చూస్తున్నారని ఆరోపించారు.సామరస్యంగా ఉండాలని నేను రెండు రోజులు నేను సంయమనం పాటించానని చెప్పారు. ఐజి రంగనాథ్ కు గౌరవం ఇచ్చి చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని ఆగాను మీరన్న చట్టాన్ని సరిగ్గా పని చేయించండి తప్పు చేసిన వారికి శిక్ష పడేలాచూడండి అని డిమాండ్ చేశారు. టెలిఫోన్ టాపింగ్ లో మీ వాళ్ళకి ఏ గతి పట్టిందో మెదక్ పోలీసులకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈయనతో పాటు నిజాంపేట జెడ్ పి టి సి సభ్యులు పంజాబీ విజయ్ కుమార్, రెండు రెండు ముక్క సుధాకర్, చల్లా నరేందర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో మనిషికి గౌరవం గుర్తింపు

**– జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి (డి.అర్.డి.ఏ)ఎస్. కిషన్**

తెలంగాణ కెరటం, జూన్ 18, మందమర్రి: విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి (డి.అర్.డి.ఏ )ఎస్. కిషన్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డం కాదని విద్యను మధ్యలో అపినవారు కూడా ఓపెన్ గా టెన్త్,ఇంటర్,డిగ్రీ లు చదువుకోవాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా




మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈసందర్భంగా శిక్షకులు ఆయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ డి.అర్.పి బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

# అట్టహసంగా ఆకట్టుకున్న నృత్య కళా పోటీలు

తెలంగాణ కెరటం, జూన్18, మందమర్రి: మందమర్రి సి. ఇ. ఆర్ క్లబ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు అట్టహాసంగా ముగిసాయి . తెలంగాణ రాష్ట్ర బాషా, సంస్కృతి శాఖ మన నృత్య, కళాకారుల అసోసియేషన్ టాలెంట్ డాన్స్ అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకకు పలు ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు భారీగా హాజరయ్యారు. శాస్త్రీయ, జాన పద, సినిమా పాటల నృత్యాలతో అలరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం.నరేష్, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎం డీ పిల్లి. రవి, గుడ్ల. రమేష్ పోటీలకు అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలో నృత్య కళాకారులకు కొదువలేదని, సినిమా రంగాల్లో రాణించే సత్తా ఉందన్నారు. ఇలాంటి వేదికలతో యువత ప్రతిభ బయటకు రావడంతో పాటు గుర్తింపు పొందుతార న్నారు. అధ్యక్షుడు సునార్కర్. రాంబాబు ఏర్పాటు చేసిన శాస్త్రీయ మెగా ఛాంపియన్ షిప్ పోటీలో జగిత్యాల జిల్లా, మంచిర్యాల జిల్లాలకు చెందిన కళాకారులుపోటీ పడగా గెలుపొందిన శివాని గ్రూప్ కు అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి. రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం.నరేష్ , గుడ్ల.రమేష్ లు ఛాంపియన్ షిప్ అందజేశారు.పోటీలో గెలుపొందిన కళాకారులుబహుమతి ప్రధానం చేశారు. నృత్య,కళాకారుల అసోసియేషన్, టాలెంట్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ అధ్యక్షుడు సునార్కర్. రాంబాబు, గ్రాండ్ మాస్టర్ జూపక.గోపి, సీనియర్ మాస్టర్ ఉప్పులేటి.నరేష్,



అడ్లూరి.లక్ష్మణ్, రమేష్, వసుధ, అర్చన, వనిత, శివాని తదితరులు మాస్టర్లు వివిధ జిల్లాల నుండి 300 మంది నిజామాబాద్, జగిత్యాల, కాగజనగర్ ప్రాంతలనుండి కళాకారులు విచ్చేసినటువంటి కళాకారులు కళాభిమానులు కళాపోషకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు అవధూతగిరి మహారాజ్ మండల జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్.పట్టణ అధ్యక్షులు నగేష్ సేట్. ఆలయ కమిటీ సభ్యులు.భక్తులు. ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

**– డీఈవో గోవిందరాజులకు వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యుజే ఐజేయు జర్నలిస్టులు.**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి టౌన్ :ు ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియుడబ్ల్యుజే ఐజేయు వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డీఈవో కార్యాలయంలో మంగళవారం డిఇఓ గోవిందరాజులు కు వినతిపత్రం అందజేశారు. గతేడాది మాదిరిగా 2024 –25 విద్యాసంవత్సరా నికి గాను ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలనీ , ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్కులర్ జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు . సానుకూలంగా స్పందించిన డీఈవో గోవిందరాజులు రెండు లేదా మూడు రోజుల్లో ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిలర్ సభ్యులు మల్యాల బాలస్వామి, వనపర్తి జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ కుమార్, సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య ,ముంత రవి యాదవ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో ఇరువర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయి.

**– జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 18: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి. మాట్లాడుతూమెదక్ పట్టణంలో ఇరు వర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని గొడవలకు కారణమైన ఒక వర్గానికి చెందిన 16 మందిని మరో వర్గానికి చెందిన 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని అన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల కారణాంగా ఇతర జిల్లాల నుంచి పోలీస్ ఫోర్స్ తెప్పించి అంతా అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు. సోషల్ మీడియా వేదిక అనగా వాట్సాప్, ట్విట్టర్,ఫేస్ బుక్ మొదలైన వాటి ద్వారా వచ్చే ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా ఉద్దేశ్యపూరకంగా సోషల్ మీడియాలో కానీ మరే ఇతర రకంగా గొడవలు పెట్టాలనుకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని సోషల్ మీడియా పై నిఘా నడుస్తున్నదని గొడవలకు కారణమైన ఎవరిని వదలమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన,షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని గొడవలకు సంబంధించిన అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పారు. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతున్నదని గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏమైనా అనుమానాలు ఉంటే సంబందిత అధికారులను సంప్రదించాలని అన్నారు.

# జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు పాఠశాలల్లో ఎన్ఎస్యుఐ కమిటీలను ఏర్పాటు చేయాలి.

**– ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 18): జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు పాఠశాలల్లో ఎన్ ఎస్ యు ఐ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి క్యాంప్ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లాస్థాయి సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు శ్రీను ప్రధాన కార్యదర్శి తరుణ్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ యాదవ్ అభిషేక్ లతో కలసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతిగా ఫీజులు వసూలు చేస్తే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా అకాడమిక్ ఇయర్ మొదట ప్రైవేట్ స్కూల్లో నిరుపేద విద్యార్థుల దగ్గర అతిగా ఫీజులు వసూలు చేస్తే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా డిమాండ్ చేశారు. అనుమతులేని ప్రైవేటు పాఠశాలలను ముందుగానే మూసివేయాలి ఎందుకంటే పిల్లల జాయినింగ్ అయిన తర్వాత పాఠశాలలు మూసివేస్తే పిల్లల భవిష్యత్తు ఖరాబ్ అవుతుందని, కాబట్టి తక్షణమే జిల్లా విద్యాధికారులు అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలని, ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు విద్యార్థుల పక్షాన ఉంటూ జిల్లాలో ఎక్కడ విద్యార్థుల సమస్యలు ఉంటే అక్కడ ఉంటుందని. అదేవిధంగా జిల్లాలో అనేక సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు పరశురాం.

అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్ నాగర్ కర్నూల్ తాలూకా ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి. హైదరాబాద్ యూనివర్సిటీ అన్వేష్. కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ అరవింద్ గౌడ్. తాలూకా ప్రధాన కార్యదర్శి కల్వకుర్తి ఫిరోజ్. నరేందర్ ఆంజనేయులు జగన్, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై అధిక భారం వేసిన మున్సిపాలిటీ, చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలి, పాత పద్ధతిలోని చెత్త సేకరించాలని



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: గద్వాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్ చెత్త పన్ను ఆపివేసి ప్రజలకు క్షమాపణ కోరాడు. చెత్త పన్ను సేకరణ చేయము అని ప్రకటన చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలుపుతున్నాము. ఈ మధ్యనే గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్ చేసిన ప్రకటన చూసి ఎన్నో రోజులుగా వనపర్తి పట్టణ ప్రజలపై భారం వేస్తున్న మున్సిపాలిటీకి సూచన, డిమాండ్ చేస్తూ మాట్లాడిన నాయకులు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి టాక్స్ లో కట్టే పనుల్లోనే అన్నీ కలిపి ఉంటాయని వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమని గత సంవత్సరముగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని గద్వాల కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వనపర్తి లో కూడా చేసి అవసరమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరించాలని నాయకులు తెలిపారు. ప్రజలకు క్షమాపణలు చెప్పకున్నా సరేగాని ఈ భారాన్ని తొలగించాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 వరకు బడిబాట.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 18): ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 2975 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. బడిబాట కార్యక్రమానికి 29 75 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది బ్యానర్లు, కరపత్రాలు, ముద్రణ, ఇతర ఖర్చులకోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వ మంజూరు చేసింది. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని బడి ఈడు పిల్లలను బడిలో ఈ కార్యక్రమంలో చేర్పించాలని నమ్మె అధికారులు సూచించారు.

# జీవో 46 బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

# బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి



తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి: తెలంగాణ సెక్రెటరేరియట్ గోడకు వినతి పత్రాన్ని అతికించి వినూత్న నిరసనతో ప్రభుత్వ దృష్టికి జీవో 46 బాధితుల సమస్యను తీసుకెళ్లే ప్రయత్నం చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రజా పాలన అంటూ వారం రోజులుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధికి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని ధ్వజం గత ఆరు నెలలుగా రాష్ట్రంలో పాలన పడక వేయడం కాదు, ఏకంగా అటుకెక్కిందని సెటైర్ జీవో 46 ను రద్దు చెయ్యాలని బాధితుల కోసం సూపర్ న్యూమరిక్ పోస్టుల ద్వారా న్యాయం చేయాలని డిమాండ్ జీవో 46 టీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చినప్పటికీ దాని లోటుపాట్లు తెలుసుకొని రద్దు చేసే లోపే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని వివరణ జీవో 46 బాధితులను రాజకీయంగా వాడుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారిని వాడుకొని వదిలేసిందన్న రాకేష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఏకంగా రైతు చట్టాలనే వెనక్కి తీసుకుంది, రాజ్యాంగం లోని చట్టాలనే సవరిస్తున్నాం, ప్రభుత్వం తలుచుకుంటే వేలాదిమంది విద్యార్థులన బాధిస్తున్న జీవో 46 ను రద్దు చేయడం పెద్ద సమస్య కాదన్న రాకేష్ రెడ్డి. జీవో 46 బాధితులు వారి సమస్యలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, హరీష్ రావు కి విన్నవించుకోగా ప్రభుత్వం ఉన్నప్పుడు వారు వెనక్కి తీసుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రయత్నం వాయిదా పడిందనీ, ఇప్పుడున్న ప్రభుత్వం తో కొట్లాడి రద్దు చెపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదే లక్ష్యం తో వారి ప్రతినిధి బృందాన్ని ఏనుగుల రాకేష్ రెడ్డి నేతృత్వంలో పంపడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ తెలంగాణ సిఎస్ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు. గత వారం రోజులుగా జీవో 46 బాధితులు, బీ ఆర్ ఎస్ ప్రతినిధి బృందం చీఫ్ సెక్రటరిని కలిసి వినతి పత్రం అందజేసే ప్రయత్నం చేయగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధి టిఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి బృందానికి ఉద్దేశపూర్వకంగా అపాయింట్మెంట్ ఇవ్వకపోవడంతో ఈరోజు పార్టీ బృందం జిఓ 46 బాధితులతో కలిసి తెలంగాణ సెక్రటేరియట్ కు బయలుదేరరడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో ప్రజాభవన్లో ప్రజలకు ప్రవేశం లేకపోవడం ఏంటని హెచ్చరించి, తన బృందం తో వెళ్ళే ప్రయత్నం చెయ్యడం జరిగింది. అయినప్పటికీ పోలీస్ కు అడ్డుకోవడం తో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం కు గల ప్రధాన ద్వార గోడకు వినతి పత్రాన్ని అతికించి వారి నిరసన తెలియజేసి వినూత్నంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లె ప్రయత్నం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి ( తాజా వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి) మాట్లాడుతూ. రాష్ట్రం లో ప్రజా పాలనలో పాలన పడకేసింది అనుకున్నా కానీ మొత్తానికి అటకెక్కినట్టు కొడుతుంది. సర్కార్ పూర్తిగా స్టంట్ లు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు లపై దృష్టి పెట్టింది తప్పు పాలన పై ఎటువంటి పట్టింపు లేదు. ఒకవైపు వరుస మానభంగాలు, దాడులు, హత్యలు, అరాచకాలతో అట్టుడుకుతుంటే ముఖ్యమంత్రి మాత్రం ఇంకా ఎంపీ ఎన్నికల లావదేవీల విషయం పై సమీక్షలు చేస్తున్నట్లున్నారు. లేదా వచ్చే వారం రోజులకు కావాల్సిన వార్తలను మీడియా కు వడ్డించడం పైనే దృష్టి పెట్టినట్టు కనిపిస్తుంది. 46 బాధితులు బిక్కుబిక్కుమంటూ సెక్రటేరియట్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కాళ్ళ చెప్పులు అరుగుతున్నా స్పందన లేదు. నిరుద్యోగ యువత కడుపు మార్చుకుంటూ, ఒక్కపూట తిని, మీ ప్రభుత్వం పై నమ్మకం తో, ఒక ఆశతో అధికారుల చుట్టూ, అధికారం చెలాయిస్తున్న మీ చుట్టూ తిరుగుతున్నా కనీసం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో, ఎంపీ, ఎమ్మెల్సి ఎన్నికల్లో వాళ్ళను ప్రచార సాధనాలుగా వాడుకొని, ప్రచారం ముగిసిన తర్వాత ప్రచార వాహనాలను, మైకులను పక్కన పడేసినట్టు వాళ్ళను పక్కన పెట్టారు. ఎన్నో ఆశలతో ఆకాంక్షాలతో వారికి ఉద్యోగం వస్తె వారి కుటుంబం బాగుపడుతుందని, వారి జీవితానికి ఒక మార్గం దొరుకుతుందని ఎంతో ఆశపడి ఉన్నత చదువులు చదువుకున్నారు. కష్టపడి కోచింగ్ సెంటర్లకు ఫీజులు కట్టి నోటిఫికేషన్ కోసం ఎదురు చూశారు. కోచింగ్ సెంటర్లకు ఫీజులు కట్టలేక, ఇంటికాడ అష్టకష్టాలు పడుతున్న అమ్మ నాన్నలను డబ్బులు అడగలేక, ఖాలి సమయాల్లో అడ్డా కూలీ చేసి, పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ అర్ధాకలితో కడుపు మార్చుకుంటూ కష్టపడి చదివి ఉద్యోగానికి అర్హత సాధించారు. ఒక పేద, మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని కుటుంబాన్ని బాగా చూసుకోవాలి, సమాజనికి మంచి చెయ్యాలని తపనపడే ఒక యువకుడు పడే తపన నాకు తెల్సు, ఎందుకంటే ఒకనాడు నేను ఆ ఇబ్బంది పడిన వాణ్ణే, స్వయంగా అనుభవించిన వాడినే కాబట్టి, అందుకే అంటారు. అనుభవించిన వాడికే నొప్పి తెలుస్తుందని. కావడి బరువు కూడా మోసే వాడికే తెలుస్తుందని. భరించాను కాబట్టి నాకు వాళ్ల బాధ తెల్సు, ప్రస్తుతం మోస్తున్నారు కాబట్టి %+ూ% 46 బాధితులకు ఆ బరువు తెలుసు. మీకు 65 సీట్లు వచ్చినా సీఎం కానివ్వకుంటే, ముఖ్యమంత్రి కుర్చీ మీకు రాకుండా ఉండి ఉంటే మీకు అప్పుడు ఆ నొప్పి తెలిసేది. 200 వందలకు 125, 130 తెచ్చుకున్న అభ్యర్థులు ఎందరో ఉన్నారు. కానీ, ప్రభుత్వం చేసిన చిన్న ప్రయోగం వల్ల 46 వల్ల వాళ్లకు నష్టం జరిగింది. దాన్ని సరిచేసి దారి చూపి న్యాయం చేయాల్సిన బాధ్యత, తల్లి స్థానం లో ఉన్న ప్రభుత్వ పెద్దల పైన, ముఖ్యమంత్రి పైనా ఉంది. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్టు దాన్ని రద్దు చెయ్యడం పెద్ద సమస్య కాదు. కానీ, కనీసం దానిమీద దృష్టి లేదన్నది ఈ పరిణామాలు చూస్తుంటే స్పష్టం అవుతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను అదుపులో పెట్టడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి. -46 రద్దు చెయ్యాలి. సూపర్ న్యూమరికల్ పోస్ట్ లు ఇవ్వాలి. గురుకుల టీచర్ల సమస్య తీర్చాలి. పాపం గురుకుల టీచర్లు పెళ్ళిళ్ళు అయినా తల్లులు కూడా చిన్న చిన్న పిల్లలను ఇంటిదగ్గర వదిలేసి న్యాయం కోసం రొడ్డెక్కుతున్న ఘటన చూస్తుంటే గుండె తరుక్కు పోతుంది. కానీ, ప్రభుత్వానికి కనీసం కనికరం లేకపోవడం దారుణం. తక్షణమే ప్రజా పాలన కాబట్టి ప్రగతి భవన్ లో ఆ బాధితులందరిని ప్రగతి భవన్ పిలిచి సీఎం రేవంత్ స్వయంగా భోజనం చేయించి వారి వారి సమస్యలను పరిష్కారం చెయ్యాల్సిందే. లేకపోతే పార్టీ పక్షాన ప్రగతి భవన్ లోపలే మేమే వంటావార్పు చేస్తామని, ప్రత్యేక ప్రజా ఉద్యమాలు చెయ్యడానికి కూడా ఎ ె న క ా డ ి వ ు ని హెచ్చరిస్తున్నాం. ఎమ్మెల్యే ఎన్నికలు గెలిచాం, ఎంపీ లు గెలిచాం, ఎమ్మెల్సి గెలిచాం అని సంకలు గుద్దుకుని, ఒడ్డెక్కాం కాబట్టి బోడి మల్లన్న అన్నట్లయితే మిమ్మల్ని ప్రగతి భవన్ లో నుండి ప్రజల మధ్యకు గుంజుడు ఖాయం. అని హెచ్చరించారు

# వనపర్తి జిల్లా ఎప్పటికీ నా గుండెల్లో ఉంటుంది

**– కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు రావడం, వనపర్తి జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన బదిలీపై సూర్యాపేట జిల్లాకు కలెక్టర్ గా వెళ్తున్న తేజస్ నందలాల్ పవార్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అధికారులందరూ కలెక్టర్ తో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలని సభా వేదికగా పంచుకున్నారు. వీడ్కోలు సందర్బంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేసిన భావొద్వేగ ప్రసంగం అందరి దృష్టిని ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అత్యున్నత స్థాయి సేవలు అందించాలని సూచించారు. ప్రతి అధికారి నిత్యం ఎంత మందికి సేవ చేసాం.. ఇంకా ఎంత మందికి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజా సేవ చేసే అవకాశం పొందిన మనం ఎక్కడి నుంచి వచ్చాము, ఇంకా గమ్యాన్ని చేరుకునేందుకు ఎంత దూరం ప్రయాణించాలనే విషయాల్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనం తప్ప అతన్ని ఆదుకోవడానికి ఎవరూ లేరు అని భావించి సేవ చేయాలన్నారు. ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు వచ్చినందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాన్నారు. జిల్లా కలెక్టర్ గా వనపర్తికి వచ్చిన తర్వాత పరిపాలనలో ఇక్కడి అధికారులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలకు సేవ భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో తాను ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా తన గుండెల్లో ఉంటుందని కంట తడి పెట్టుకున్నారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ దంపతులకు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, అదనపు ఎస్పీ రామదాసు, జడ్పీ సీఈఓ యాదయ్య, టీజీఓ అధ్యక్షులు సురేష్, టీఎన్జీఓ అధ్యక్షులు అశోక్, ట్రెసా అధ్యక్షులు మల్లిఖార్జున,అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఇరు వర్గాల మధ్య ఘర్షణలవల్లే కాంగ్రెస్ నాయకులు దాడి.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 18: మెదక్ టౌన్ లో70 గోమాత లను బక్రీద్ సందర్భంగా తరలిస్తుంటే హిందూ సోదరులు అడ్డుకున్న క్రమంలో హిందూ,ముస్లిం సోదరుల మధ్య జరిగిన ఘర్షణ ల సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు నిన్న ఉదయం బిజెపి పార్టీ పైన, బిజెపి మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి,నిజాంపేట్ జెడ్ పి టి సి సభ్యుడు పంజ విజయ్ కుమార్ పైన చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను బిజెపి తరపున ఖండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లో గోవుల గురించి, హిందువుల పైన జరిగిన రాళ్ళ దాడి, కత్తి పోటు, లాఠీ ఛార్జ్, అక్రమ అరెస్టు ల గురించి హిందువుల గురించి ప్రస్తావించలేదు. కేవలం మైనారిటీ సోదరుల మెప్పు కోసమే, జరిగిన ఎంపీ ఎన్నికల్లో విజయ్ కుమార్ నియోజక వర్గంలో క్రియాశీలకంగా పని చేయటం వల్ల అధికంగా పార్టీకి ఓట్లు రావటం జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని బిజెపి నీ బలహీన పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నరు. విజయ్ కుమార్ ప్రజా ఉద్యమాలు, ప్రజా సేవకోసం బిజెపి పార్టీ సిద్ధాంతం కోసం ,మరియు రామాయంపెట్ రెవెన్యూ డివిజన్ సాధన కోసం కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర ప్రభుత్వము మెజారిటీ ప్రజల హిందూ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారు. హిందువుల మనోభావాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కచేయటం లేదు. గో మాత ను తల్లిగా హిందువులు పవిత్రంగా భావిస్తారు. అటువంటి అవులను బక్రీద్ పండుగ పేరుతో చంపుతుంటే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదు. ఒక పక్క సుప్రీం కోర్టు గో చట్టం ఉన్నా వాటిని అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం,



ఇటు పోలీస్ లు ఈ రాష్ట్రం లో విఫలం అయ్యారు. కాంగ్రెస్ నాయకులు అధికారం ఉంది కదా అని విచక్షణ లేకుండా మాట్లాడుతున్నరు.

భారతీయ జనతా పార్టీ నీ మా నాయకులను విమర్శించే స్తాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్ర ప్రసాద్, వొలిశా.దామోదర్, జె. శంకర్ గౌడ్,ఎల్లంగౌడ్ కొడపర్తి. నరేందర్, మేకల.లావణ్య, భరత్ కుమార్,కటిక.కార్తీక్, బండి.గిరి.నాంపల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరంలో నిర్వహించే అన్నదానానికి దాతలు విరాళం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(జూన్ 18): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని మంగళవారం హైద్రాబాద్ వాస్తవ్యులు రుమండ్ల నిఖిల్, ధర్మపత్ని నవ్యశ్రీ దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధి చూసి నిత్య అన్నదాన కార్యక్రమా నత్రాన్ని సందర్శించి తమ వంతు వంతు సహాయంగా నిత్య అన్నదానానికి 25,116/-రూపాయలు విరాళంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం



చైర్మన్ కందూరి సుధాకర్ కి అందజేశారు.విరాళం అందజేసిన దాతలకు కుటుంబ సభ్యులకు ఉమామహేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు ఆలయ అర్చకులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు మృతి.. అవయవ దానం చేసి గొప్ప మనసు చాటుకున్న తల్లిదండ్రులు

తెలంగాణ కెరటం నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18: బ్రెయిన్ డెడ్ అయి మరణించినా.. అవయవదానం చేసి పునర్జన్మ ఎత్తాడు ఓ యువకుడు. తమ కుమారుడు కన్నుమూశాడని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులు.. మరే ఇంట ఈ విషాదం జరగకూడదనుకుని అతని అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చారు.దానాల్లోకెల్లా గొప్ప దానం అవయవదానం అని అంటుంటారు. ఎందుకంటే ఎవరైన చనిపోయాక వారి అవయవాలు దానం చేస్తే మరొకరి ప్రాణాలు కాపాడిన వాళ్లవుతారు. వాళ్లకి మళ్లీ పునర్జన్మను ఇచ్చిన వాళ్లవుతారు. అందుకోసమే కొంతమంది తాము చనిపోయిన అనంతరం తమ అవయవ దానం చేసేందుకు ముందుకు వస్తారు...ఇందుకు కోసం పలు ట్రస్టులతో ఒప్పందం కూడా చేసుకుంటారు. అలాగే మరికొందరు కూడా తమ కుటుంబీకుల్లో ఎవరైన మరణిస్తే అవయవ దానం చేస్తారు.హో ఇలాంటి ఘటనే తాజాగా చోటుచేసుకుంది. ఓ యువకుడు మరణించడంతో తన కుటుంబీకులు అతని ఆర్గాన్స్ దానం చేసి గొప్ప మనసు



చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామానికి చెందిన రాహుల్ జడ్చర్ల పోలేపల్లి పారిశ్రామిక వాడలోహో ఉన్న ఓ మెడిసిన్ కంపెనీలో ఉద్యోగం నిర్వహిస్తున్నాడు.. అయితే గత ఐదు రోజుల క్రితం తన సొంత గ్రామం కోటకొండ నుంచిహో జడ్చర్లకు వెళుతూహో కోటకొండ అటవీ ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని అడవి పంది ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులుహో యువకున్ని హుటాహుటిన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు..

చికిత్స పొందుతూ రాహుల్ బ్రెయిన్ డెడ్ కావడంతోహో అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.. అయినప్పటికీ తమ కుమారుడి మరణం.. మరో నాలుగు కుటుంబాల్లో వెలుగు నింపాలని.. అవయవ దానం చేయాలని నిర్ణయించుకున్నారు..హోహో తమ కుమారుడి అవయవాలను దానం చేసి టైలర్ గణేష్ దంపతులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆసుపత్రి సిబ్బంది తుది లాంఛనాలు పూర్తి చేసి యువకుని మృతదేహాన్ని వారికి అప్పగించారు.

# ప్రభుత్వ బడుల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 18): ప్రభుత్వ బడులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం 2000 కోట్ల రూపాయలు కేటాయించిందని, ప్రభుత్వం ఇప్పటికే 11 వేల పోస్టులతో మెగా డీఎస్ కి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, తెలిపారు. సమస్యల పరిష్కారానికి త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని, ప్రభుత్వ బడుల్లో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల చేరికలను పెంచాలని, ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పన, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

# మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలవడంతోనే మత ఘర్షణలకు తావిస్తోంది.

## - నార్లాపూర్ మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి ఆరోపణ.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 18: మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అమరసేనారెడ్డి మాట్లాడుతూ మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు గెలవడంతో మత ఘర్షణలకు తావిస్తుందన్నారు. ప్రశాంతంగా ఉన్న మెదక్ జిల్లాను మత ఘర్షణలకు నిలయంగా మారుస్తున్నారని మైనంపల్లి కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని బిజెపి నాయకులకు హెచ్చరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ అధ్యక్షులు



మారుతి , ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నసిరుద్దీన్, లింగం గౌడ్ ,నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, మసూద్, ఆకుల బాలయ్య ,వినోద్ ,రమావత్ రాజు, బోయిని చంద్రం,బాజీ రమేష్ ,చిన్న అంజాగౌడ్, వై వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగు పై అవగాహన.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 18: రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఈ వర్షాకాలంలో అనువైన వరి రకాలు, వరిలో వస్తున్నటువంటి నూతన వరి వంగడాలను పండిస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నటువంటి ఆదర్శ రైతు మరియు సేంద్రియ పద్ధతిలో వరి పంటను పండిస్తూ తన సొంతంగా మార్కెటింగ్ చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నటువంటి మహిళా రైతు యొక్క విజయగాథల్ని ఈ కార్యక్రమంలో ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది మొదటగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త కృష్ణ మాట్లాడుతూ వర్షాకాలానికి అనువైన రకాలను రకాల ఎంపిక మేలైన విత్తనాలను విత్తడం నారుమడి యజమాన్యం ప్రధాన వరి పంటలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గూర్చి రైతులకు అవగాహన కల్పించి తదుపరి రైతుల నుండి వరి సాగులో వస్తున్నటువంటి సందేహాలను తీర్చడం జరిగింది.తదుపరి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ వారిచే అవార్డ్ పొందినటువంటి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఉత్తమ మహిళా రైతు లావణ్య, సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో వరి సాగు విధానాన్ని అదేవిధంగా సేంద్రీయ పద్ధతిలో పండించిన వరి పంట తర్వాత బియ్యంగా మార్చి తన సొంతంగా మార్కెటింగ్ చేసుకుంటూ తన పండించిన పంటకు అధిక ధరలు పొందే విధంగా తాను అవలంబిస్తున్నటువంటి పద్ధతులను ఇతర రైతులతో తన విజయ గాదను పంచుకోవడం జరిగింది. తదుపరి వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ప్రాచుర్యంలో పొందినటువంటి నూతన వరి వంగడాలను పండిస్తూ పండించిన వరి విత్తనాలను ఇతర రైతులకు అమ్ముతూ అధిక ఆదాయం పొందుతున్నటువంటి సంగారెడ్డి జిల్లాకు చెందినటువంటి ఆదర్శ రైతు జనార్ధన్ తాను ఏ విధంగా నూతన వరి వంగడాలను సేకరించి పండించి పండించిన వరి విత్తనాలను ఇతర రైతులకు అమ్మడం ద్వారా ఆదాయం ఎలా పొందుతున్నాడో ఇతర రైతులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి



మాట్లాడుతూ ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తల ద్వారా ఆయా కాలానికి సంబంధించిన సంబంధిత అంశాలను సుదీర్ఘ అనుభవం కలిగినటువంటి శాస్త్రవేత్తలచే ముఖాముఖి కార్యక్రమం చేపట్టడం ద్వారా రైతులకు వ్యవసాయ విజ్ఞానం పెంపొందడానికి అవకాశం ఉందని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాగు సంబంధ అంశాలను సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు రైతు నేస్తం కార్యక్రమం జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతు వేదికల్లో ఏర్పాటు చేయబడుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరడం జరిగింది చివరగా వర్షాధారంగా మక్కజొన్న పంట విత్తనం దగ్గర నుండి కోత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి మక్క పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త నగేష్ కుమార్ రైతుల వివరించడం జరిగింది. తదుపరి మొక్కజొన్న పంటలో వివిధ రైతుల అడిగినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం మంగళవారం రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ, సతీష్,హరి ప్రసాద్, వ్యవసాయ డివిజన్ పరిధి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నితీష్ కుమార్ హైస్కూల్లో పెన్నుల పంపిణీ




తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జూన్ 18: మెదక్ జిల్లా కౌటిపల్లి మండలంలోని బుజరంపేట్ హై స్కూల్లో పెన్నుల పంపిణీ ఈరోజు బుజీరంపేట్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు గత మూడు సంత్సరాలుగా అక్కడ చదువుతున్న విద్యార్థులకు అండగా ఉంటున్న అని గుర్తుచేశారు మరియు తను అక్కడ చదివే విద్యార్థులకు అండగా ఉంటానని మాట ఇచ్చారు మరియుగత సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సహాయ సహకారాలు అందకుండా చేశారు అని తెలియజేశారుమరి ఈ సారి విద్యార్థులపైన ప్రత్యేక దృష్టి పెట్టి 1స్ట్ క్లాస్ లో పాస్ అయ్యే విధంగా వారి కార్యాచరణ వుంటుంది అని తెలియజేశారుఏ సహాయ సహకారాలు అయిన తాను ముందు ఉంటామని మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యకులు వడ్ల నితీష్ కుమార్ అన్నారు మరియు విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యను యస్ యూ ఐ అండగా ఉంటుంది అని ఆయన తెలియజేశారు

# వాడీవేడిగా బొమ్మనపల్లి గ్రామసభ

# రెండు బోర్లు వేస్తామన్న హామీ ఏమైనట్లు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఎప్పుడు నిర్మిస్తారు
- ప్రత్యేక అధికారి గ్రామసభకు ఎందుకు హాజరు కావడం లేదు
- గ్రంథాలయం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 18: బొమ్మనపల్లి గ్రామసభ సమస్యలు లేవనెత్తుతూ వాడీవేడిగా జరిగింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభను కార్యదర్శి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభమైన గ్రామసభలో గ్రామ ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న తరుణంలో గ్రామ ప్రత్యేక అధికారి వినయ్ సాయి ఎందుకు గ్రామ సభకు హాజరు కావడం లేదని పలువురు ప్రశ్నించారు. ప్రత్యేక అధికారి లేకుండా తమ సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. 11వ వార్డు లాలయపల్లి, 9 వ వార్డు రాములపల్లి రోడ్డు పల్లె మీద నీటి సమస్య పరిష్కారం కోసం వేసవి కాలంలో వేస్తానన్న రెండు బోర్లు ఏమైనాట్లు అని మామిడి రాజు ప్రశ్నించారు. నిర్మాణ దశలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎప్పుడు నిర్మిస్తారని మాచమల్ల బుజ్జన్న, కిషోర్ ప్రశ్నించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య కేంద్రం నిర్మాణం ఆలస్యం అవుతుందని అన్నారు. గ్రంథాలయాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారని



తాల్ల నరేష్ ప్రశ్నించారు. ఇటీవల కురిసిన గాలి వానలకు ధ్వంసమైన స్మశాన వాటిక, రేకులను ఎప్పుడు బాగు చేస్తారని పలువురు ప్రశ్నించారు. మొదటి వార్డ్ లో నీటి సమస్య అధికంగా ఉందని బోర్ కు కనీసం చేతి పంపు నాయనా ముగించాలని గంగు అనిల్ ప్రశ్నించారు. ప్రత్యేక అధికారుల పాలనలో పనులు జరగడం లేదంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు

# అశోక్ నగర్ మెయిన్ రోడ్డు గుంతలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18: కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ మెయిన్ రోడ్ లో గల ఉన్నా గుంతలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ గుంతలను పరిశీలించి మాట్లాడుతూ ఈ యొక్క గుంతల సమస్యను మున్సిపల్ అధికారులకు తెలియజేశారు మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ తొందరలో ఈ యొక్క సమస్యను పరిష్కరించాలి అని ఆదేశించారు ఈ



కార్యక్రమంలోని, మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, వార్డ్ కౌన్సిలర్ విజయ్ భాస్కర్ గౌడ్, రామ్మోహన్, చాట్ల వంశీకృష్ణ, ఏఈ. శంకర్, పాల్గొన్నారు,

# సినిమా

## షూటింగ్‌తోపాటు కుటుంబంతో విహారానికి..



జూ.ఎన్టీఆర్ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. 'దేవర' సినిమా కీలక షెడ్యూల్‌ను గోవాలో పూర్తి చేసుకుని ఇటీవల హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారం తాజా షెడ్యూల్ కోసం థాయిలాండ్ పయనమయ్యారు. అక్కడ ఓ పాట, కీలక సన్నివేశాలు చిత్రీకరణ చేయనున్నారట. ఆయనతోపాటు భార్య లక్ష్మీ ప్రణతి, పిల్లలు కూడా వెళ్లారు. ఆదివారం సాయంత్రం కథానాయిక జాన్వీకపూర్ కూడా థాయ్‌ల్యాండ్‌కు బయలుదేరారు. ఎయిర్‌పోర్ట్‌కి వెళ్తున్న ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఆ వీడియోలను షేర్ చేస్తున్నారు. అయితే షూటింగ్‌తోపాటు తన కుటుంబంతో సరదాగా గడపడానికి కూడా ట్రిప్ వేసినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరైన హిట్ కోసం కొరటాల శివ శాయశక్తులు ప్రయత్నాలు చేస్తున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రుతీ మరాఠే, ప్రకాశరాజ్, మురళీశర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సుధీర్ బాబు కష్టానికి బ్రేకులు



చాలా గ్యాప్ తరువాత సుధీర్ బాబు సినిమా డిజాస్టర్ కాదు పర్వాలేదనిపించుకున్న సినిమా హరోంహర. మరీ యునానిమస్ గా పాజిటివ్ టాక్ రాకపోయినా ఉన్నంతలో ఒక మాస్ వర్గంతో ఓకే అనిపించుకునే కంటెంట్ అయితే ఉంది. అయితే ఊహించని విధంగా తమిళ డబ్బింగ్ మహారాజ దీని వసూళ్లను ప్రభావితం చేయడం మాత్రం షాక్ కలిగించే విషయం. రిలీజ్ ముందు వరకు విజయ్ సేతుపతి మూవీ మీద అంతగా బజ్ లేదు. పదమూడో తేదీ రాత్రే ప్రీమియర్లు వేశాక సీన్ మారిపోయింది. ఉదయం ఆటలకు జనం అంతంత మాత్రంగా ఉన్నా సాయంత్రానికి సీన్ మొత్తం మారిపోయింది. హరోంహర నెమ్మదించేయగా మహారాజా బాగా పికప్ అవుతున్నాడు. గత రెండు రోజుల్లో బుక్ మై షోలో తెలుగు తమిళ వెర్షన్లు కలిపి రెండు లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం దానికి నిదర్శనం. ఏపీ తెలంగాణ మెయిన్ సెంటర్స్ లో షేర్ బాగా వస్తోంది. బిసి కేంద్రాల్లో కొంత స్లోగా ఉన్నప్పటికీ కౌంటర్ సేల్స్ బాగున్నాయని బయ్యర్ల రిపోర్ట్. ఎలాగూ సోమవారం బక్రీద్ సెలవు దినం కావడంతో వీకెండ్ మొత్తం నాలుగు రోజుల్లో లాభాల్లోకి అడుగు పెట్టడం ఖాయమని ట్రేడ్ టాక్. నైజం పంపిణి చేసిన మైత్రి మరోసారి జాక్ పాట్ కొట్టినట్టే కనిపిస్తోంది. సులభంగా బ్రేక్ ఈవెన్ అయ్యే దిశగా వెళ్తోంది.ఒకవేళ మహారాజ లేకుండా కేవలం హరోంహర మాత్రమే వచ్చి ఉంటే సుధీర్ బాబు కొంత డామినేట్ చేసే అవకాశం దక్కేది. అలా అని వసూళ్లు మరీ బ్యాడ్ గా లేవు కానీ ఆశించిన స్థాయిలో వేగం లేదన్నది వాస్తవం. దర్శకుడు జ్ఞానసాగర్ మాస్ ఎలివేషన్లతో నింపేసిన వైనం అన్ని వర్గాలను పూర్తిగా మెప్పించలేకపోతోంది. ఇంకొంచెం బెటర్ గా ఉండి ఉంటే ఖచ్చితంగా మహారాజ మీద ఆధిపత్యం చెలాయించేది. వీకెండ్ అయ్యాక హరోంహర ఫైనల్ స్టేటస్ ఏ విధంగా ఉండబోతోందనే దాని మీద స్పష్టత వస్తుంది. ఎలాగూ జూన్ 27 కల్కి దాకా పెద్దగా సినిమాల్లేవ్ కాబట్టి ఈ ఛాన్స్ వాడుకోవాలి.

## దక్షిణాదిలో ఎలాగో... ఇక్కడా అలాగే!



తన ప్రియుడు జాకీ భగ్నానీతో వివాహం అనంతరం మళ్లీ సినిమాలతో బిజీ అయింది రకుల్‌ప్రీత్ సింగ్. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు సినిమాలున్నాయి. అయితే 'కొండపొలం' చిత్రం తర్వాత తెలుగులో మరో అవకాశం అందుకోలేదు. ప్రస్తుతం ఆమె దృష్టంతా బాలీవుడ్‌పైనే ఉంది. తాజాగా అజయ్ దేవగణ్ సరసన 'దే దే ప్యార్ దే 2' చిత్రంలో నటిస్తోంది రకుల్ 2019లో విడుదలై విజయం సాధించిన 'దే దే ప్యార్ దే'కి ఈ చిత్రం కొనసాగింపుగా రూపొందుతోంది. అన్షుల్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించారు రకుల్. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉందని తెలిపింది. ఇంకా పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. 'ఆడియన్స్ కు , అభిమానులకు డబుల్ డోస్ ధమాకా అందించడానికి మళ్లీ వస్తున్నాం. మరోసారి అయేషా పాత్రలో నటించడం ఆనందంగా ఉంది. అజయ్, చిత్రబృందంతో కలిసి మరోసారి పనిచేసే అవకాశం రావడం గొప్ప విషయం. సెట్లోకి అడుగు పెట్టిన మొదటి రోజు సొంతింటికి వచ్చిన అనుభూతి కలిగింది. ఎందుకంటే దక్షిణాదిలో పనిచేసినప్పుడు ప్రేక్షకులు నన్ను ఎలా ఆదరించారో.. బాలీవుడ్‌లో మళ్లీ ఈ సినిమాతోనే అభిమానుల నుంచి అలాంటి ప్రేమను సొంతం చేసుకోగలిగాను. తొలిభాగం కన్నా మరింత భిన్నంగా ఈ చిత్రం రాబోతుంది" అని రకుల్ అన్నారు. అలాగే త్వరలోనే ఇండియన్-2 చిత్రంతో సందడి చేయనుంది.



## అనుపమ పరమేశ్వరన్ 'పరదా'లో మరో స్టార్ నటి

రీసెంట్‌గా టిల్లు స్క్వేర్‌తో బ్లాక్ బస్టర్ అందుకుంది అందాల భామ అనుపమ పరమేశ్వరన్. ఇప్పుడు ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మరో కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ బ్యూటీ దర్శన రాజేంద్రన్ నటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే సంప్రదాయపు కట్టుబాట్లను దాటి ఒక మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో ఈ సినిమా రానుంది. అమిష్త అనే పాత్రలో దర్శన కనిపించనుంది. మలయాళంలో దర్శన మంచి క్రేజ్ ఉన్న నటి. ఇప్పుడు ఆమె తెలుగులో ఎంట్రీ ఇస్తుండటంతో, ఈ సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉంటుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.



## అల్లు అర్జున్ పుష్ప ది రూల్ వాయిదా పడ్డట్టే..

పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. పుష్ప ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే కొన్ని రోజులుగా సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ వార్తలు షికార్లు చేస్తున్నాయి. దీనిపై తాజాగా ఓ క్లారిటీ వచ్చేసినట్టు అర్థమవుతోంది. ఇంతకీ ఎలా అనుకుంటున్నారా..? అల్లు అర్జున్‌కు చాలా సన్నిహితుడైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరత్ చంద్ర నాయుడు చేసిన తన ట్వీట్‌తో ఈ విషయాన్ని చెప్పకనే చెప్పేశాడని అర్థమవుతోంది. పుష్ప ది రూల్ వాయిదా పడటం లేదని ఒక్క ట్వీట్ మా మొహానా పడేయ్ అన్నా..అనే ట్వీట్‌ను ఓ వ్యక్తి శరత్‌చంద్రకు ట్యాగ్ చేశాడు. దీనికి శరత్ చంద్ర నాయుడు స్పందిస్తూ.. చేయలేను.. ఎందుకంటే అవుతుంది కాబట్టి.. అని రీట్వీట్ చేశాడు.

# ఘోర ప్రమాదం





**పశ్చిమ బెంగాల్**

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

కాగా, అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్డాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

ఇక ఈ ఘటనలో గూడ్స్ రైలు డ్రైవర్, అసిస్టెంట్ డ్రైవర్‌తో పాటు, కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ గార్డు మరణించారని రైల్వే బోర్డు చైర్మన్, సీఈవో జయ వర్మ సిన్హా వెల్లడించారు.

**పలు రైళ్లు దారి మళ్లింపు..**

రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. ఘటన సమాచారం అందుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. 19 రైళ్లను రద్దు చేశామని... మరో 9 రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వివరించింది. అందులో దిబ్రుఘడ్–న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, హౌరా–న్యూజల్పాయిగూరి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయని తెలిపింది. అలాగే రద్దు చేసిన రైల్వే సర్వీసులను ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ఈ రోజు ఉదయం చోటు చేసుకున్న ఈ రైలు ప్రమాదంలో 15 మంది మరణించారు. 33 మందికిపైగా గాయపడ్డారు

**బెంగాల్ రైలు ప్రమాద మృతులకు రూ.10 లక్షల నష్టపరిహారం**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. డార్జిలింగ్ జిల్లాలో ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రెండు రైళ్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధితులకు నష్టపరిహారాన్ని ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి నష్టపరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు (ఒక్కొక్కరికి), స్వల్పంగా గాయపడిన బాధితులకు రూ.50 వేలు నష్టపరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

**సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్ల రైలు ప్రమాదం !**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఇవాళ ఉదయం రైలు ప్రమాదం జరిగింది. కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి ఓ గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందగా, సుమారు 60 మంది గాయపడ్డారు. అయితే సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతా సమీపంలోని సీల్దాకు వెళ్తున్న సమయంలో.. రంగపాని స్టేషన్ వద్ద దుర్ఘటన జరిగింది. కాంచనజంగా రైలుకు చెందిన మూడు బోగీలు డిరేల్ అయ్యాయి. కోల్‌కతా–సీల్దా రూట్‌లో ఆటోమెటిక్ సిగ్నల్ వ్యవస్థ ఉన్నది. అయితే ఈ రూట్ ఎప్పుడూ బిజీగా ఉంటుంది. పాపులర్ హిల్ స్టేషన్ డార్జిలింగ్ కూడా ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలోనే ఉంటుంది. రైలు ప్రమాదంలో గూడ్స్ రైలు లోకోపైలెట్, అతని అసిస్టెంట్‌తో పాటు కాంచనజంగా రైలు గార్డు మృతిచెందారు. పది రైళ్లను దారి మళ్లించారు. సిగ్నల్ ఓవర్‌షాట్ కావడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. అంటే సిగ్నల్ వ్యవస్థలో ఒక్కసారిగా వోల్టేజ్ పెరగడంతో.. సిగ్నల్ మారి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మానవ తప్పిందం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని, సిగ్నల్‌ను పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని రైల్బే బోర్డు సీఈవో జయా వర్మ సిన్హా తెలిపారు. రైల్వే కోచ్‌ల్లో కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పశ్చిమ బెంగాల్ రైళ్లలోనూ ఆ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**బెంగాల్ రైలు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 'పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త చాలా బాధ కలిగించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మరోవైపు రైలు ప్రమాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాధితులకు సహాయం చేయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్డాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

రైలు ప్రమాదస్థలికి బైక్‌పై కేంద్ర మంత్రి..

**రాజకీయాలకు సమయం కాదని స్పష్టీకరణ**

**డార్జిలింగ్:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరుకుంది. సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి బైక్‌పై ఘటనా స్థలికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన వెంటనే నేరుగా క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

**సహాయక చర్యలు పూర్తి, దర్యాప్తునకు ఆదేశం**

రైలు ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని ఈ సందర్భంగా మీడియా మాట్లాడుతూ అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. "రెస్క్యూ ఆపరేషన్ పూర్తయింది. రెస్టొరేషన్ పనిపై దృష్టి సారించాం" అని తెలిపారు. ప్రమాద ఘటనపై విపక్షాల విమర్శలపై అడిగినప్పుడు..ఇది రాజకీయాలకు సమయం కాదని సున్నితంగా వారించారు. కాగా, రైలు ప్రమాద ఘటనలో మరణించిన వారిలో గూడ్స్ రైలు లోకోపైలట్, ఎక్స్‌ప్రెస్ రైలు గార్డ్‌తో సహా ముగ్గురు రైల్వే ఉద్యోగులు కూడా ఉన్నారని అధికారులు ధ్రువీకరించారు.

## వయనాడ్ వదులుకోనున్న రాహుల్.. కీలక ప్రకటనకు రెడీ

**న్యూఢిల్లీ:** పోటీ చేసిన రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉండటంతో కీలక ప్రకటనకు సిద్ధమవుతున్నారు. గాంధీ కుటుంబ నియోజకవర్గంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి సీటును ఉంచుకుని, కేరళలో గెలిచిన వయనాడ్ సీటును రాహుల్ వదులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనిపై సోమవారం సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ పార్టీ సమావేశమై ఒక నిర్ణయాన్ని ప్రకటించనుంది. రాహుల్ ఏ నియోజకవర్గాన్ని వదులుకుంటున్నారనే సమాచారాన్ని లోక్‌సభ సెక్రటేరియట్‌కు తెలియజేయడానికి ఇవాళే చివరిరోజు.


**వయనాడ్ నుంచి ప్రియాంక**

కాగా, రాహుల్ వదులుకోవాలనుకుంటున్న వయనాడ్ నియోజకవర్గం నుంచి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాని పోటీలోకి దించనున్నారని, తద్వారా ఈ సీటును కూడా కాంగ్రెస్ తిరిగి నిలబెట్టుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

**లోక్‌సభ విపక్ష నేత పగ్గాలు చేపడతారా?**

మరోవైపు, లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ ఆశిస్తుండగా, రాహుల్ మాత్రం ఇందుకు సుముఖంగా లేరని పార్టీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరిస్తే ఆయనకు క్యాబినెట్ ర్యాంకు హోదా, ఇండియా బ్లాక్ భాగస్వాముల మధ్య మంచి సమన్వయం సాధించేందుకు వీలున్నప్పటికీ ఆయన మాత్రం ఆ బాధ్యతను స్వీకరించేందుకు ఇష్టపడటం లేదని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియజేశారని కూడా తెలుస్తోంది.

## నులిపురుగుల నివారణ గురించి మాడల్ స్కూల్ విద్యార్థులకు వివరించినా డాక్టర్ శ్రవన్ కుమార్





తెలంగాణ కెరటం జూన్ 18 దర్మపురి నియ్హొజక వర్గ ప్రథినిది: జాతీయ నులి పురుగుల నివారణ గురించి అవగహన కార్యక్రమం ను జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగహన కల్పించినా స్తానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వెల్గటూర్ డాక్టర్ శ్రవన్ ఈ సందర్బంగా డాక్టర్ శ్రవన్ మాట్లాడుతు సిజనల్ వ్యాదుల గురించి వాటి నివారణ గురించి అలాగె పిల్లలకు నులిపురుగులు ఉన్నట్లు ఐతె రక్తహినత వస్తదని పిల్లలు నిరసంగా ఉంటారని మెదడు లో ప్రాబ్లమ్ ఉంటదని తెలిపారు అందికు నివారణగా మాత్ర అల్ బెండజోల్ తగు మ్షెతాదులో తీసుకోవాలని తెలిపారు ఇదె విదంగా తేది 20 జూన్ నా మండల పరిషత్ కార్యలయంలో ఎంపిడిఓ రవీందర్ తహశీల్దార్ ఆర్ శేఖర్ లా సమీక్ష సమవేశం లో సిజనల్ వ్యాదుల గురించి నులి పురుగు నివారణ గురించి చర్చించి సమన్వయంతో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవగహన కల్పిస్తు మాత్రలు ఇవ్వడం జరుగునని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ శ్రీనువాస్ జెగనాథం శ్రీనువాస్ విద్యార్తిని విద్యార్థులు వైద్యబృందం మాడల్ స్కూల్ ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గోన్నారు

## రాహుల్ ససేమిరా..



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకోవడం, 'ఇండియా' కూటమి బలం కూడా పెరగడంతో 18వ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు తీసుకోనున్నారనే అంచనాలు బలంగా ఉన్నాయి. అయితే, విపక్ష నేతగా బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్ నిరాకరించినట్టు పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ముగ్గురి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. కుమారి సెల్జా, గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో 'ఇండియా' కూటమి 232 సీట్లు గెలుచుకోగా, వాటిలో కాంగ్రెస్ 99 సీట్లతో ఆధిక్యత చాటుకుంది. దీంతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత పోస్ట్ కాంగ్రెస్‌కు ఖాయమైంది. రాహుల్ ఆ బాధ్యతలు తీసుకుంటే ఆయనకు క్యాబినెట్ ర్యాంక్ లభించడంతో పాటు కూటమి నేతల మధ్య మంచి సమన్వయం సాధించే వీలుంటుందని కాంగ్రెస్ అభిప్రాయంగా ఉంది. అయితే అందుకు రాహుల్ సుముఖంగా లేరని తెలుస్తోంది. 2019లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న తర్వాత నుంచి రాహుల్ ఏ పదవిని చేపట్టేందుకు ఆసక్తి కనబరచడం లేదు.

## అజిత్ ధోవల్‌తో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ భేటీ




జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌తో (ఎన్ఎస్ఏ) అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. పరస్పర ప్రయోజనాలతో ముడిపడిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ఇరువురు చర్చించారు.

ఇరు దేశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధి బృందాలతోనూ ఎన్ఎస్ఏలు చర్చించనున్నారు. ఇక సీఐఐ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే ఇండియా–యూఎస్ ఐసీఈటీ రౌండ్‌టేబుల్ భేటీలోనూ వీరు పాల్గొననున్నారు. ఈ సమావేశానికి పరిశ్రమ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు, సీఈవోలు హాజరు కానున్నారు.

## త్వరలో నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు.. ఇన్‌చార్జీలను నియమించిన బీజేపీ



మహారాష్ట్ర, జార?ండ్, హరియాణా సహా జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి తర్వలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలకు బీజేపీ అధిష్ఠానం ఇన్‌చార్జీలను సోమవారం ప్రకటించింది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జీగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని నియమించింది. మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్, కో ఇన్‌చార్జిగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను నియమించగా.. హరియాణా బాధ్యతలను ధర్మేంద్ర ప్రధాన్, బిప్లబ్ కుమార్‌దేవ్‌లకు అప్పగించింది. ఇక జార?ండ్ బాధ్యతలను శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు హిమంత బిస్వా శర్మలను నియమించినట్లు తెలిపింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మోదీ హయాంలో పెట్రో ధరల పెంపు



రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని బీజేపీ, జేడీఎస్ గగ్గోలు పెడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసన చేపట్టారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం తగదని, పెట్రో భారాలు మోపిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించాలని హితవు పలికారు. నరేంద్ర మోదీ ప్రధాని కాగానే పెట్రోల్ ధరలను లీటర్‌కు రూ. 72 నుంచి రూ. 104కు పెంచారని, డీజిల్ ధరలను రూ. 58 నుంచి రూ. 92కు పెంచారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కూడా మోదీ ప్రభుత్వం పెట్రో ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపిందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రంలో వ్యాట్‌ను పెంచినా ఇప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కర్నాటకలో పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులోనే ఉన్నాయన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పోలిస్తే కర్నాటకలో పెట్రో ఉత్పత్తుల ధరలు ఇప్పటికీ తక్కువగానే ఉన్నాయని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net